సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

97053 47483

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



మృతుడి కుటుంబానికి సహాయం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, సిబ్బంది

ఆరిలోవ: జీవీఎంసీ 13వ వార్డు జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ రామభక్త రఘు(45) గురువారం మృతి చెందాడు. ఈయనకు వైఎస్సార్ బీమా పథకం వర్తించింది. దీంతో మృతుడి భార్య జయకు శుక్రవారం బీమాలో భాగంగా తక్షణ సహాయం కింద సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ రామకృష్ణ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కెల్ల సత్యనారాయణ, పిల్ల వీర్రాజు, తదితరులు రూ.10 వేలు నగదు అందజేశారు. మిగతా మొత్తం బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారని ఆమెకు తెలియజేశారు.

16 నుంచి ఉచిత యోగా శిబిరం

ఆరిలోవ: స్థానిక స్వామి వివేకానంద యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 21 వరకు ఉచిత యోగా శిబిరం నిర్వహించనున్నట్లు కేంద్రం వ్యవస్థాపకుడు బుద్ధిగ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరిలోవ ప్రాంతం శ్రీకాంత్‌నగర్‌లోని వివేకానంద యోగా కేంద్రంలో రోజూ ఉదయం 5.30 నుంచి 6.30 గంటల వరకు జరుగుతుందన్నారు. ఇక్కడ యోగాసనాలు, ధ్యానం నేర్పుతామన్నారు. ఆసక్తి గలవారు 97045 47560 నంబరులో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుపై హర్షం

బీచ్ రోడ్డు: రాష్ట్రంలో 4,350 గ్రామ డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు పచ్చజెండా ఊపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర నిరుద్యోగ సంఘం జేఏసీ అధ్యక్షుడు హేమంత్ కుమార్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగుల గోడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి బొత్స సత్యనారాయణకు ధన్యవాదలు తెలియజేశారు. ఉద్యోగ వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కోరారు.

పౌర గ్రంథాలయంలో కెరీర్ వింగ్ ప్రారంభం



కెరీర్ వింగ్‌ను ప్రారంభిస్తున్న భాస్కర్‌రామ్

సీతంపేట: రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ వి.భాస్కర్ రామ్, రోటరీ విశాఖ పోర్టు సభ్యులు శుక్రవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భాస్కర్ రామ్ బాలికల కెరీర్ వింగ్‌ను ప్రారంభించారు. ఈ విభాగానికి రోటరీ విశాఖ పోర్టు సిటీ వారు ఫర్నిచర్, టర్న్ షైల్ సమకూర్చారు. అనంతరం జరిగిన సమావేశంలో గ్రంథాలయ కార్యదర్శి డి.ఎస్.వర్మ, సభ్యుడు ఎ.ప్రసన్న కుమార్ గ్రంథాలయ చరిత్రను, ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు యు.శర్మ, సభ్యులు విశ్వనాథ్, గ్రంథాలయ అధ్యక్షుడు ఎస్.విజయ్‌కుమార్, సహ కార్యదర్శి డి.వి.సూర్యారావు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ

డాబాగార్డెన్స్: కనకమహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కె. శిరీష తెలిపారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులను లేదా ఇద్దరిని అనుమతించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా! లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!

సంప్రదించవలసిన నెంబరు

వైజాగ్ ఈస్ట్

7331119904, 9912440606

ప్రమాదకరంగా కాలువలు





ఇసుకతోట జంక్షన్ వద్ద పైకప్పు లేని కాలువలు

మద్దిలపాలెం : కాలువలకు పైకప్పులు లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. నిత్యం జనసంచారం ఉండే ప్రధాన కూడలి వద్ద ఉన్న కాలువలు జనాన్ని భయపెడుతున్నాయి. రోడ్డు పక్కనే పెద్ద కాలువలపై సిమెంట్ పలకలు లేకపోవడంతో ఏమాత్రం ఏమరుపాటుగా వ్యవహరించినా ప్రమాదాల బారిన పడక తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో పూడిక సైతం సకాలంలో తొలగించకపోవడంతో దుర్వాసనతో పాటు, దోమల బెడద ఎక్కువైంది. సాయంత్రం అయ్యేసరికి కాలువల పక్కగా ఉన్న నివాసితులు దోమలతో బేజారెత్తిపోతున్నారు. వేసవి తాపానికి దోమల దండు తోడవ్వడంతో రాత్రి వేళల్లో కంటి మీద కునుకు కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- జీవీఎంసీ 16వ వార్డు ఇసుకతోట జంక్షన్ వద్ద రోడ్డుకు ఇరువైపుల ఉన్న కాలువలపై పైకప్పులు లేవు. ఈ కాలువలకు ఆనుకుని దుకాణ సముదాయాలున్నాయి. ఆ దుకాణాలకు వెళ్లే వినియోగదారులు పైకప్పులేని కాలువలను దాటుకొని వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బందవుతోంది. ఈ రోడ్డు నిత్యం జనంతో రద్దీగా ఉంటుంది. కాలువలపై సిమెంట్ పలకలు లేకపోవడంతో అటువైపుగా చిన్నారులు రాత్రి వేళల్లో వెళ్లి పడిపోయే ప్రమాదం ఉంది.
- కాలువల్లో పూడికను సకాలంలో తొలగించడం లేదు. పేరుకుపోయిన పూడిక కారణంగా మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. దుర్వాసనతో పాటు దోమల వ్యాప్తి పెరగడంతో కాలువల పక్కన ఉండే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువలపై సిమెంట్ పలకలు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఓటరు జాబితా పునఃపరిశీలనకు వినతి

ఎంవీపీ కాలనీ: తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఓటరు జాబితాను పునః పరిశీలించాలని కలెక్టర్ మల్లికార్జునను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో ఆయనను కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత కొన్నేళ్లుగా విడుదల చేస్తున్న ముసాయిదా ఎన్నికల జాబితాలో అనేక ఓట్లు గల్లంతవుతున్నాయన్నారు. పోలింగ్ బూత్‌లు 20, 24, 27, 39, 77, 104, 116 పరిధిలో వందల ఓట్లు గల్లంతైనట్లు కలెక్టర్ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. ఇప్పటికైనా జాబితాను పునఃపరిశీలించాలని, ఓటర్ జాబితాలో జరిగిన అవకతవకలను సరిచేసి కొత్త ఓటర్ జాబితాను విడుదల చేయాలని కోరారు.

ఉత్తమ వలంటీర్లకు ఘన సత్కారం



వలంటీర్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ తూర్పు సమన్వయకర్త విజయనిర్మల

బీచ్ రోడ్డు: జీవీఎంసీ 22వ వార్డులోని ఉత్తమ వలంటీర్లకు వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్ ఆధ్వర్యంలో ఘన సత్కారం జరిగింది. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ముఖ్యఅతిథిగా హాజరైన వలంటీర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ దుర్గాప్రసాద్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

ఎంవీపీ కాలనీ: స్థానిక సెక్టార్–8లో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి పరిశీలించారు. గతంలో రూ.20 లక్షల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. ప్రస్తుతం పనులు సాగుతున్నాయి. ఈ పనులను పరిశీలించిన మేయర్.. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, నిబంధనలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను పలువురు మేయర్ దృష్టికి తీసుకురాగా.. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గొలగాని శ్రీనివాస రావు, పలువురు జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మిద్దె తోటను పరిశీలిస్తున్న మేయర్ గొలగాని హరివెంకటకుమారి

కొమ్మాది: ప్రతి ఇంటిని వ్యవసాయ క్షేత్రంగా మార్చుకుని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మేయర్ గొలగాని హరివెంకటకుమారి కోరారు. శుక్రవారం 7వ వార్డులోని టైలర్స్ కాలనీలో జానూస్ నేచర్ మిద్దె తోటను ఆమె సందర్శించారు. 60 గజాల మిద్దె మీద అనేక రకాల పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, ఔషధ మొక్కలు పెంచుతున్న ఝాన్సీని మేయర్ అభినందించారు. మిద్దెలు, కాంపౌండ్ పరిసరాల్లో మొక్కలు పెంచడం ద్వారా కాలుష్యం నియంత్రించవచ్చునని మేయర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ విద్రోహ పాలనపై నిరసన ర్యాలీ రేపు



సమావేశంలో మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

మద్దిలపాలెం: కేంద్రంలో బీజేపీ సాగిస్తున్న విద్రోహ పాలనపై ఆదివారం తలపెట్టిన నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు విజ్ఞప్తి చేశారు. పిఠాపురం కాలనీలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో సీపీఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సీపీఐ కార్యదర్శి ఎం.పైడిరాజు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి వై.కొండయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గత 9 ఏళ్ల పాలనలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. విశాఖపట్నానికి మరింత ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి మణిహారం లాంటి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిందని ఆరోపించారు. ప్రభుత్వానికి చెందిన బ్యాంకులు, పోర్టులు, రక్షణ రంగం సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి కుట్రపన్నిందన్నారు. వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల భారాన్ని సామాన్యుడిపై మోపిందని ఆరోపించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 28 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికులను కేంద్ర ప్రభుత్వం నిరాయుధులుగా చేసిందని ధ్వజమెత్తారు. పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను నష్టాల పాలు చేసి, వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న బీజేపీ పాలనకు చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రత్యేక హోదా హామీని తుంగలోకి తొక్కి రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీపై పోరాటమే శరణ్యమన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసి ఈ నెల 11న విజయోత్సవ సభలకు పూనుకోవడం సిగ్గు చేటని, ఆ సభను విద్రోహ సభగా జరుపుకోవాలని సూచించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సభలో పాల్గొనే ముందు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రానికి విభజన హామీలు అమలు చేస్తామని ప్రకటించాలన్నారు. లేని పక్షంలో ఈ సభను విద్రోహ సభగా పరిగణిస్తామన్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం 10 గంటలకు రైల్వే డీఆర్ఎం కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు సాగే నిరసన ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

అండర్ వాటర్ టన్నెల్‌లో చిన్నారుల సందడి



ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల చేపలను తిలకిస్తున్న అనాథ పిల్లలు

బీచ్ రోడ్డు: బీచ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన అండర్ వాటర్ టన్నెల్ ఎగ్జిబిషన్‌ను అనాథ పిల్లలు శుక్రవారం సందర్శించారు. అక్షర ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆరాధన చిల్డ్రన్స్ హోమ్‌కు చెందిన 60 మంది బాలలకు ఉచితంగా ఎగ్జిబిషన్‌లో ప్రవేశం కల్పించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధి ప్రియ బాంధవి మాట్లాడుతూ తమ హోమ్‌లో 60 మంది పిల్లలకు వసతి కల్పించడంతో పాటు విద్యను కూడా అందిస్తున్నామన్నారు. చిన్నారులకు ఉచిత ప్రవేశం కల్పించిన ఎగ్జిబిషన్ నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు మౌలానా మాట్లాడుతూ ఈ నెల 15 వరకు ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందన్నారు.

మాతృభాషతో పాటు ఆంగ్లం అవసరం



మాట్లాడుతున్న రచయిత జీవన్‌కుమార్

సీతంపేట: మాతృ భాషతోపాటు ఆంగ్ల పరిభాష అవసరం ఎంతో ఉందని, అమెరికన్ ఇంగ్లిష్ భవిష్యత్ దోహదకారని లెగ్జిగ్రాఫర్ వీఎస్టీ తెలుగు–ఇంగ్లిష్ డిక్షనరీ రచయిత ననపల జీవన్‌కుమార్ అన్నారు. తన్మయి క్రియేటివ్స్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో అమెరికన్ ఇంగ్లిష్ శైలిపై రెండు రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికన్ ఇంగ్లిష్ శైలి, గురి, వినియోగం, ఆంగ్లం–అమెరికన్ ఇంగ్లిష్‌కు సంబంధించి కొన్ని పదాలు పలికి సంభాషించడం, వాక్య నిర్మాణాలు సోదాహరణంగా వివరించారు. సనాతన ధర్మం, మొండి ఘటం, పెళ్లిచూపులు, కొబ్బరి బొండాం వంటి రోజువారి పదాలను ఆంగ్ల వెర్షన్, కోమాలిమ్ వంటి ఆంగ్ల పదాల రీతులను ప్రస్తావించారు. కార్యక్రమంలో తన్మయి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బి.ఎస్.చంద్రశేఖర్, కార్యదర్శి సిహెచ్.వి. సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు, కొణతాల రాజు, బాందంగీర్ సాయి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం

- సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెను ముప్పు




స్విచ్ బోర్డు వద్ద చెలరేగిన మంట

తాటిచెట్లపాలెం: విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. ఒకటో నంబర్ ప్లాట్‌ఫారం చివర్లో జీఆర్పీ పక్కన గల చల్లని తాగునీరు సరఫరా చేసే ఫ్రిజ్‌కు సరఫరా చేసే విద్యుత్ స్విచ్ బోర్డు నుంచి ఉన్నట్టుండి మంటలు చెలరేగాయి. పరిస్థితిని గమనించిన శానిటేషన్ సిబ్బంది, రైల్వే ప్రయాణికులు సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అక్కడకు చేరుకుని వెంటనే విద్యుత్ కనెక్షన్‌లను తప్పించారు. లేకుంటే ఇది కాస్తా షార్ట్ సర్క్యూట్ అయి పెను ప్రమాదమే జరిగేది. సిబ్బంది అప్రమత్తమై వ్యవహరించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

బీచ్‌లో వ్యక్తి గల్లంతు



గల్లంతయిన అప్పలస్వామి



హెలికాప్టర్ ద్వారా గాలిస్తున్న దృశ్యం

అల్లిపురం: కుటుంబ సభ్యులతో గొడవ పడి వ్యక్తి బీచ్‌లో గల్లంతయిన ఘటన మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాణిపేట, కృష్ణానగర్‌కు చెందిన అలబాని అప్పలస్వామి భార్యతో గొడవపడి చనిపోతానని బీచ్‌కి వెళ్లి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు వారించినా వినకుండా ఉదయం 9.30 గంటలకు ఏఎన్ బీచ్ ఆస్పత్రి ఎదురుగా గల బీచ్‌లోకి దిగి గల్లంతయినట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు వారు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో బీచ్ గార్డ్స్ సాయంత్రం వరకు గాలించినా అతని ఆచూకీ తెలియరాలేదు.

పరిశీలించి.. అనుమతులివ్వాలి



మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున. చిత్రంలో పలువురు అధికారులు

మహారాణిపేట: కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున అధ్యక్షతన ఏఆర్‌టీ అండ్ సరోగసీ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ ఏఆర్‌టీ, సరోగసీ కోసం 5 దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని పరిశీలించి అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో గైనకాలజిస్టు డాక్టర్ సంధ్యాదేవి, కేజీహెచ్ పీడియాట్రీషన్ డాక్టర్ చక్రవర్తి, ఎన్‌జీవో ఎల్.వి.రమణి, మహిళా ఆరోగ్య అధికారి డాక్టర్ బి.ఉమావతి, జిల్లా మీడియా విస్తరణ అధికారి బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COMPUTER COURSES

- సెల్‌ఫోన్ రిపేరింగ్, కంప్యూటర్ రిపేరింగ్, M.S. ఆఫీస్, C, C++, ట్యాలీ, మాడిస్సోరీ, బ్యూటీషియన్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు రాజీవ్ ఇనిస్టిట్యూట్‌లో అడ్మిషన్లు జరుగును. ఫోన్: 94403 01948 [V- 2934]

FLATS FOR SALE
MVP Colony, 3 BHK, Each floor single Flat, 2300 Sft. Luxury New Flats, North Facing like individual House (Flats) with premium specifications at Sector-11, MVP Colony, VISAKHAPATNAM
9000922731, 9866122731

FLATS FOR SALE
2 BHK, 1225 Sft & 1110 Sft. NEW FLATS
VAISAKHI SKYLINE
YANDADA, VIZAG.
8184815118
8520957200

Real Estate

FLAT FOR SALE

- 2 Bed Room Flat 1000 Sft East Facing with Car Parking with Cup Boards near Highway Thatichetlapalem Busstop Near Rama Blassing Church. Ph : 99857 61419, 92475 86929 [V- 1918]
- Ready to move 2bhk 1050sft E/W face flats for sale in vmrda layout & pollutions free zone, rera approved at ragarapuvalasa. 9866746418 [G-7094]

HOUSE FOR SALE

- రాజమండ్రి నారాయణపురంలో 250 చ॥గ॥లో గల ★గ్రౌండ్ ఫ్లోర్ 2BHK-1 Flat, ★1st ఫ్లోర్‌లో 2BHK-2 Flats, ★ 2nd & 3rd ఫ్లోర్స్ డూప్లెక్స్ లగ్జరీ విల్లా -2 అమ్మకమునకు కలవు. Cont: 91002 33999 [R-5902]

LAND FOR SALE

- శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం S.M.పురం, IIIT Back side హైవేకి 5 కి.మీ. దూరంలో 18 ఎకరాల 36 సెంట్లు (రెడ్ సాయిల్) అమ్మకమునకు కలదు. Cont: 9963398835, 8317604853.(రాజేష్). [C-785852]

PLOT FOR SALE

- 240 Sq.Yards, VUDA Approved 1 km From Atchutapuram Junction, 40" Road, Ready to Construction. SSR Raghu Ram Avune. Ph : 94945 22227 [V-794465]
- దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కాలేజికి ఎదురుగా 3 కి.మీ. దూరంలో, కోరాడ, గెద్దపేట నందు ఊరికి ఆనుకొని శుభగృహ వెంచర్ నందు 275 చదరపు గజాలు, నార్త్, వెస్ట్ కార్నర్ స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్: 83286 05065, 88859 18909 [V-1922]
- దీపా టౌన్‌షిప్ వారి VMRDA + RERA Plots : 40' రోడ్స్, డ్రైనేజ్, టీ గార్డ్స్, కాంపౌండ్ వాల్ Etc సదుపాయాలతో కలెక్టరేట్‌కు 2 1/2 కి.మీ., JNTU జంక్షన్ + సీతం కాలేజ్ నుండి 1 కి.మీ., కొండ కరకాం గ్రామం ఆనుకొని రెసిడెన్షియల్ ఏరియా తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. ఫోన్: 79931 94136, 81794 20528 [V- 1615]

3 BHK FLAT FOR SALE
1600 Sft., N/F, 4th Floor, MARRIPALEM HIGHWAY, Nr. Co-Operative Bank
Ready to Occupy
99499 43743
94401 97786

INDUSTRIAL LAND FOR SALE
విశాఖపట్నం, గాజువాక ఆటోనగర్ E-Block లో Industrial Use Land 2300 చ॥గ॥లు + బిల్డింగ్ అమ్మకంనకు కలదు. West 80 Ft Road & South 40 Ft. Road. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే సంప్రదించండి.
Ph: 93467 74134

- కొత్తవలస గోల్డ్‌స్టార్ జంక్షన్ దగ్గర VMRDA Plots అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలవు. సంప్ర : 98483 78944 [V- 2706]

TO - LET

- Individual House For Rent Near VUDA Apartments, Seethammadhara - 530022. Available For Domestic and Commercial Purpose also Contact : 88851 45553 [V-794564]
- Shop 24x7, 1st Floor Rent Rs.8,000/- Per Month Beside New Bus Stop Main Rd Facing @ Aganampudi. Ph : 98488 98059, 99595 80085 [V-2939]

Services

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10536]

OLD AGE HOME

- వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరపి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 794546]
- Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 794541]

SEPTIC TANK CLEAN

- విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్: 93931 55552, 96765 57552 [V-1934]

Wanted

- ఇప్పుడు మీ బైక్ మీకు ఆదాయం తెస్తుంది. Rs.1500/- Day, Benefits : P/F జాబ్, సౌకర్యవంతమైన పని వేళలు, డైలీ / వీక్లీ ఇన్సెంటివ్స్, ఇన్సూరెన్స్ 5 లక్షలు వరకు. ఫోన్: 040-48937612, 73962 67109 [V- 10636]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి, పార్ట్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ ప్రతి రోజూ రూ. 500 నుండి రూ. 600 వరకు సంపాదించే అవకాశం. డైలీ పేమెంట్స్. సంప్ర: 9948925364. [A-745540]

CHANGE OF NAME
I, GANDREDDI INDIRA (Old Name) W/o G. APPALA SATYANARAYANA, resident of D.No. 11-60, Main Road, Gopalpatnam, Visakhapatnam. Change my name from GANDREDDI INDIRA (Old Name) to GANDREDDI INDIRA DEVI (New Name). Henceforth i am being called as GANDREDDI INDIRA DEVI (New Name) W/o G.APPALA SATYANARAYANA for all purposes.

CHANGE OF NAME
I, MUDDALA KRISHNA RAO, S/o. Muddala Narasimha Naidu (Old Name) residing at D.No:14-8-19/1, Bhanoji Thota, BC Road, Pedagantyada, Visakhapatnam - 530044, Andhra Pradesh. Have Changed my Name from MUDDALA KRISHNA RAO (Old Name) to MADDALA KRISHNA RAO (New Name). Henceforth I will be called as MADDALA KRISHNA RAO, S/o. Maddala Narsimha Naidu (New Name) for all purposes.

CHANGE OF NAME
I, AKELLA SUSEELA DEVI, (OLD NAME), WIFE OF VALIVETI RAMACHANDRA PRASAD, RESIDENT OF # 301-W, AKELLA ENCLAVE, 6th LANE, DWARAKANAGAR, SANKARA MATHAM, VISAKHAPATNAM, ANDHRA PRADESH, INDIA, PIN: 530016. Change my name from AKELLA SUSEELA DEVI (OLD NAME) to VALIVETI SUSEELA DEVI (NEW NAME), W/o. VALIVETI RAMACHANDRA PRASAD for all purposes.

CHANGE OF NAME
I, GARIMELLA KRISHNA MADHURI W/o Kolluru Ravi Chandra, resident of Plot No. 309, H.No. 10-48/1/2, Revenue Colony, Near Dayal Nagar, Visakhapatnam -43 change my name from GARIMELLA KRISHNA MADHURI (Old Name) to KOLLURU KRISHNA MADHURI (New Name). Hence forth i am being called as KOLLURU KRISHNA MADHURI W/o Kolluru Ravi Chandra for all purposes.

- ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786411]
- అతి సులువుగా ఫలితాలు పొందుతూ ప్రతి నెలా లక్షకు పైగా సంపాదించుకోగల టెలికాలింగ్ నందు స్త్రీ/పు, పార్ట్/ ఫుల్ టైం వర్క్ చేయుటకు వెంటనే కావలెను. సంప్ర : 79959 78849 [V- 794549]
- Required Duty Doctors for Clinic at Anadhapuram. Min Qualifications :- MBBS, Min exp :- 1 year in Emergency or General Practice. Min salary: 35k (added salary on each exp years). Timings : Mng 9.30- 01 pm, Evng : 06- 09pm. Contact: Prop. 9912411123 [V- 776923]
- Wanted Teachers LKG to 5th All Subjects, 6th to 10th maths, Science, Hindi, English. Bhavisya E.M. School, Opp. Chandu Sweets, Poorna Market. Ph : 90006 58421 [V- 794615]
- గవర్నమెంట్, ప్రైవేట్ జాబ్ ఎంప్లాయిస్ & గృహిణిలకు నెలకు లక్ష రూపాయలు పార్ట్‌టైం వర్క్‌తో సంపాదించేందుకు మంచి వ్యాపార అవకాశం. సంప్ర : 94932 44471, 93969 72239 [V- 1825]
- ప్రముఖ గ్లోబల్ కంపెనీలో వర్క్ చేస్తూ నెలకు 35,000/– వరకు సంపాదించవచ్చు. 100% ఎటువంటి ఫీజులు ఉండవు. Work from Home. సంప్ర : 97015 05819 [V- 794611]
- స్కూల్ నందు పనిచేయుటకు ఆయా కావలెను. ఆడ మనిషి వయస్సు 45 సం॥ల లోపు ఉండవలెను. N.T స్కూల్, అక్కయ్యపాలెం, 80 ఫీట్ రోడ్డు. విశాఖ-16. ఫోన్ : 93987 09459 [V- 3684]
- సుజాతనగర్‌లో Club 10 Chicken రెస్టారెంట్ నందు వర్క్ చేయుటకు కుకింగ్ హెల్పర్స్ (బాయ్స్) & వెయిటర్స్, క్లీనింగ్ (లేడీస్) కావలెను. సంప్ర : 63005 48438 [V-794618]
- సెక్యూరిటీ గార్డులు కావలెను. RTC కాంప్లెక్స్ / జగదాంబ ఏరియాల్లో పనిచేయుటకు. జీతము : 12,000/- to 15,000/- ఇతర సదుపాయాలు కలవు. ఫోన్ : 81795 52684, 63013 52727 [V- 2935]

డాక్యుమెంట్ పోయినది
అత్తిలి రమణమ్మ, W/o అత్తిలి పెదబాబు (లేటు) పేరు మీద గల ఒరిజినల్ ల్యాండ్ డాక్యుమెంట్ (నెం.779/1986) మద్దిలపాలెం నుండి పెందుర్తికి బస్సులో వెళ్తుండగా పోయినది. సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.
ఫోన్: 94906 04479

CHANGE OF NAME
I, DADI MOHANA RAO (Old Name) S/o Suryanarayana (Late) resident of D.No.2-9-31, Mindi, Near Bus Stop, BHPV Post, Gajuwaka, Visakhapatnam-530012, (AP). Have changed my Name from DADI MOHANA RAO (Old Name) to DADI MOHAN RAO (New Name). Henceforth, I shall be known my DADI MOHAN RAO (New Name) S/o Suryanarayana (Late) for all purposes.

- ప్రముఖ TV Channel నందు జిల్లాల వారిగా పనిచేయుటకు Marketing Executives, Reporters, Editiors, Anchors & Writers కావలెను. ఫోన్ : 87904 71707, 0891-3527197 [V- 794467]
- ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు 35k(P.M) సంపాదించుకునే అవకాశం. 040-41892546 [G-6958]
- వైజాగ్, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో గల స్కూల్స్‌లో పర్మినెంట్ డ్రిల్ టీచర్‌గా జాబ్ చేయుటకు 20-30సం॥లోపు గల యువతీ -యువకులు కావలెను. విజయవాడ డిఫెన్స్ అకాడమిలో 20రోజులు ట్రైనింగ్ ఇవ్వబడును. అర్హత: ఇంటర్, జీతం: 15-20వేల లోపు. 7993680951 [G-808]
- IRP Infra Tech. కంపెనీ నందు అరకు మండలంలో పనిచేయుటకు 2-12 సం॥లు అనుభవం గల Civil Engineers కావలెను. మరియు Telecom రంగంలో అనుభవం గల Civil Engineers కావలెను. సంప్రదించండి. ✆ 82973 13300. [OA-903]
- ప్రముఖ సంస్థ తరపున నేవల్ డాక్‌యార్డ్‌లో పనిచేయుటకు ఫైర్ సెంట్రిస్ కావలెను. అర్హత: 10th + ఫైర్ & సేఫ్టీ కోర్స్/ ITI వేతనం: 15k, మొబైల్: 9030508946, 9885508649 [WB-10582]
- హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. విజయవాడ. Ph: 9640528899, 9640648899. [HA-257
- పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు క్రీమ్ సిటీ నందు పనిచేయడానికి యువకులు కావలెను. జీతం+ఉచిత భోజనం+ టిఫిన్+ రూం వసతి కలదు. ఫోన్ : 9490165188, 7569852204 [H-780869]

FACULTY TEACHERS

- Wanted Experienced Teachers to teach I to V All Subjects, VI to X All Subjects. Office Assistant. Sri Ramanujan School. Rly. New Colony. Ph : 86398 90047 [V- 1928]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.